క్లుప్తంగా

బోరు పనులు ప్రారంభం

నర్సంపేట రూరల్ : మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లి గ్రామంలో బోరు పనులను బీజేపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. వాటర్‌ప్లాంట్ కోసం నీటి సమస్య ఉండడంతో ప్రజలు, యువకులు కోరిక మేరకు తన సొంత డబ్బులతో బోరు వేయించినట్లు తెలిపారు. గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

జీవాలను కాపాడాలి

నెక్కొండ: గొర్రెలు, మేకలకు వ్యాప్తి చెందే నట్టలపై గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండి జీవాలను కాపాడాలని స్థానిక పశువైద్యాధికారి మమత అన్నారు. నెక్కొండలో మంగళవారం ఆమె గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రం, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని కాపాడేది టైలరే

నర్సంపేట : బట్టను అందగా మలిచి అందాన్ని పెంచి ఆత్మగౌరవాన్ని కాపాడేది టైలరే అని టైలర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పైతర్ వెంకటేశ్, రామగిరి రవీందర్ అన్నారు. పట్టణంలోని మునిసిపల్ కాంప్లెక్స్ ఆవరణలో టైలర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీను, ఉపాధ్యక్షుడు ఓదెల రవీందర్, కార్యదర్శి నరేష్, కోశాధికారి రామగిరి రవి, ప్రకాశ్, పాల్గొన్నారు.

వర్ధన్నపేట: పట్టణంలో టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేరు సంఘం జిల్లా కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మునిగాల సత్యనారాయణ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టైలర్స్ ఐకమత్యంగా ఉండి చాలా సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, బాబురావు, యుగంధర్, ప్రభాకర్ దితరులు పాల్గొన్నారు.

తునికాకు సేకరణ పంటలాంటిది

ఖానాపురం: ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన, గిరిజనేతరులకు తునికాకు సేకరణ ఒక పంటలాంటిదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చంద్రన్న అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ సుభాషిణికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తునికాకు సేకరణకు ప్రభుత్వం వెంటనే ప్రూనింగ్ పనులు చేయాలన్నారు. ఆకు సేకరణ చేసే క్రమంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. తునికాకు 50 ఆకుల కట్టకు రూ.ఐదు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిర్ర సూరి, అడ్డూరి రాజు, సారంగం, రమేష్, మాడ అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

రాయపర్తి: రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించేలా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని నోడల్ ఆఫీసర్ గారె కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీసీఈబీసెక్రటరీ కృష్ణమూర్తితో కలిసి సందర్శించి విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. వారి వెంట ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రావుల భాస్కర్‌రావు, రెసిడెన్సియల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్‌రావు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పాఠశాల పూర్వ విద్యార్థులు, ఎంజీఎం ఆస్పత్రి జనరల్ సర్జన్ డాక్టర్ గాదె వేణు, హెడ్‌కానిస్టేబుల్ జి.జయరాజు తెలిపారు. ఎంజీఎం బ్లడ్‌బ్యాంకు సహకారంతో ఈ నెల 11న నిర్వహించే శిబిరంలో రక్తదాతలు, పూర్వ విద్యార్థులు అధికంగా పాల్గొనాలని వారు కోరారు.

కార్యదర్శి తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు



సంగెం: మండలంలోని ఆశాలపల్లి కార్యదర్శి రామకృష్ణారెడ్డి తీరుపై జిల్లా కలెక్టర్ గోపికి మాజీ ఎంపీటీసీ దేశినేని యాదగిరిరావు ఫిర్యాదు చేశాడు. మంగళవారం మండలంలోని రామచంద్రాపురంలో ఆయిల్ పామ్ నర్సరీ సందర్శనకు వచ్చిన కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని కోరగా కార్యదర్శి దురుసుగా మాట్లాడాడని ఇలాంటి వ్యక్తి సామాన్య ప్రజలకు ఏ విధంగా సేవలందిస్తాడని తెలిపారు. ఫోన్ వాయిస్ రికార్డును ఆధారంగా చర్య తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

నర్సంపేట : జేవీవీ జెండాను ఆవిష్కరిస్తున్న భాస్కర్



నెక్కొండ : మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్



పర్వతగిరిలో ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



సంగెం : మాట్లాడుతున్న ఎంఈఓ విజయ్‌కుమార్



విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సాంకేతిక ఎత్తుగడలతో వినూత్నమైన ఆలోచనలు చేస్తే భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పెండెం భాస్కర్ అన్నారు. నర్సంపేట, దుగ్గొండి, పర్వతగిరి, వర్ధన్నపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, రాయపర్తి, నర్సంపేట రూరల్, నెక్కొండ, సంగెం మండలకేంద్రం, వివిధ గ్రామాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన అనేక ఎగ్జిబిట్‌లను ముఖ్యఅతిథులు తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



దుగ్గొండి: ఎగ్జిబిట్‌ను తిలకిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్



నర్సంపేట రూరల్ : సైన్స్ ఫేర్‌ను ప్రారంభిస్తున్న రాజేంద్రప్రసాద్‌రెడ్డి



రాయపర్తి : మాట్లాడుతున్న రావుల భాస్కర్‌రావు



వర్ధన్నపేట : క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు



చెన్నారావుపేట: కేక్ కట్ చేస్తున్న గోపాల్‌రెడ్డి



నల్లబెల్లి : కస్తూరిబా విద్యాలయంలో ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ప్రజావాణి దరఖాస్తుపై విచారణ



ఖానాపురం: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుపై మంగళవారం ఎంపీఓ రవి విచారణ చేపట్టారు. మండలంలోని బుధరావుపేటలో హైస్కూల్ ప్రహరీ నిర్మాణానికి డబ్బాలు అడ్డుగా వస్తున్నాయని, ప్రహరీ నిర్మాణం ఎత్తుగా లేకపోవడంతో రాత్రి సమయాల్లో యువకులు పాఠశాల కిటికీలు, తలుపులు విరగ్గొడుతున్నారని ఎస్‌ఎంసీ చైర్మన్ లచ్చయ్య కలెక్టర్ గోపికి ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఎంపీఓకు విచారణ చేయాలని ఆదేశించారు. దీంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి ద్వారా షాపుల నిర్వాహకులకు నోటీసులు జారీ చేయించారు. దీనిపై ఎంపీపీ ప్రకాశ్‌రావు సమక్షంలో విచారణ చేపట్టి షాపులు తొలగించే విధంగా చర్యలు చేపట్టారు.

'కంటి వెలుగు' ప్రారంభం

ఖానాపురం/రాయపర్తి : గ్రామీణ ప్రాంతాల్లోని కంటి సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, రాయపర్తి జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు కంటి వెలుగు శిబిరాలను మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఐలయ్య, సర్పంచ్ సుమతియాదవరెడ్డి, బాబు, గాడిపెల్లి వెంకన్న, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల మాదవరెడ్డి, సంధి వంశీధర్‌రెడ్డి, గబ్బెట యాకయ్య, పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో వర్ధన్నపేట

- జెడ్పీటీసీ బానోతు సింగ్‌లాల్
- సాదాసీదాగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

వరంగల్ (పర్వతగిరి) : రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయని పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని జెడ్పీటీసీ బానోతు సింగ్‌లాల్ అన్నారు. మంగళవారం ఎంపీపీ లూనావత్ కమలపంతులు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా సమావేశం సాదా సీదాగా సాగింది. సమావేశంలో విద్యుత్, విద్య, వైద్యం, అంగన్‌వాడీ, ఎక్సైజ్, రెవెన్యూ, తాగునీటి, పశువైద్యశాఖ, వ్యవసాయం శాఖ, రోడ్లు భవనాల శాఖ, తదితర అంశాలపై అధికారులు వివరణ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు సభలో వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, పీఏసీఎస్ చైర్మన్లు మనోజ్‌గౌడ్, గొర్రె దేవేందర్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, రైతుబంధు కోఆర్డినేటర్ చినపాక శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రతన్‌రావు, తహసీల్దార్ కోమి, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఆర్థిక దోపిడీ, కుంభకోణాల పాలన

- ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి: రాష్ట్రంలో గత 9 ఏళ్లకాలంలో ఆర్థికదోపిడీ, కుంభకోణాల పాలన సాగుతుందని ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురంలో హాథ్‌సే హాత్ జోడో కార్యక్రమంలో ఆయన మంగళవారం రాత్రి యాత్ర చేపట్టారు. గ్రామంలోని మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వాడవాడలా పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధాన కూడలిలో మాట్లాడుతూ రైతు రాజ్యం సంక్షేమ పాలన కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. గ్రామాలలో సర్పంచ్‌లు నిధులు అందక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, సర్పంచ్ తొట్ల నీలవేణి, పాలడుగుల రాజన్న, కామశోభన్‌బాబు, గెడ్డ కృష్ణంరాజు , ఎలకంటి కుమారస్వామి, కాసర్ల బాబు, గంట రాజిరెడ్డి, రామచంద్రు పాల్గొన్నారు.



మహ్మదాపురంలో యాత్ర నిర్వహిస్తున్న దొంతి

ఉత్సాహంగా కొనసాగుతున్న క్రీడోత్సవాలు

నల్లబెల్లి: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడోత్సవాలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. సెమీఫైనల్‌లో పాల్గొన్న క్రీడాకారులను ఎంపీపీ ఊడుగుల సునీత పరిచయం చేసుకుని ఉత్సాహపరిచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, మదర్‌థెరిస్సా మండల సమాఖ్య అధ్యక్షురాలు ఊటుకూరి భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కనుకం అనూష, ఏపీఎం సునీత, పీడీలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: స్థానిక జాగృతి హైస్కూల్‌లో నిర్వహిస్తున్న క్రీడాపోటీ లను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉమ్మడి జిల్లా జాక్ ఏపీఎం రాపాక కిరణ్, రాజీరు తిలకించారు. మండల యువనాయకులు కంది కృష్ణ చైతన్యరెడ్డి, భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, ఏపీఎం ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : క్రీడలను పీఏసీఎస్ చైర్మన్ మారం రాము టాస్‌వేసి ప్రారంభించారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతున్నారు. ఏపీఎం శ్రీనివాస్, మార్త లావణ్య, చెన్నకేశవరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఈదునూరి యాకయ్య, శ్రీనివాస్, రాజు, పాల్గొన్నారు.



నల్లబెల్లి : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ ఊడుగుల సునీత

క్రైం కార్నర్

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

వరంగల్ (పర్వతగిరి): కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని గోపనపల్లిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన బోయిని రాజయ్య గొర్రెలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గొర్రెల మందను ఇంటి సమీపంలో రాత్రి సమయంలో ఒకే చోట ఉంచాడు. గొర్రెలమందపై కుక్కలు గుంపుగా వచ్చి దాడి చేయడంతో 10 గొర్రెలు మృతి చెందాయి. ఉదయం లేచి చూడగా గొర్రెలు మృతి చెంది ఉండడాన్ని చూసి రాజయ్య బోరున విలపించాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఆటో బోల్తా..పలువురికి గాయాలు

వర్ధన్నపేట : ఆటో అదుపు తప్పి పంటపొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడడంతో పలువురికి గాయాలైన సంఘటన మంగళవారం మండలంలోని దమ్మన్నపేట శివారులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఇల్లంద గ్రామానికి చెందిన ఓ కుటుంబం హైదరాబాద్ నుంచి మంగళవారం మధ్యాహ్నం ఇల్లందకు బయలుదేరారు. దమ్మన్నపేట శివారు పెద్దమ్మతల్లి గుడి సమీపంలో మూలమలుపు వద్ద ఆటో అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఆటోలో ఉన్న భార్యభర్తలు, ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి.

కొమ్మాల ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు



గీసుకొండ: మండలంలోని ప్రసిద్ధ కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ నూతన అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వి.అనిల్ కుమార్ పేర మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. గడ్డమీది కుమారస్వామి, సిరిసె రాజేశ్వర్‌రావు, బానోతు నర్సింగం, వాంకుడోతు మంజుల, ఆరూరి రవీందర్‌రెడ్డి, కొంగర రవి, తాళ్ళపెల్లి ప్రసాద్, ఆంగోతు శ్రవన్‌కుమార్ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ కమిటీ 6 నెలల పాటు పదవిలో ఉంటుంది. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గడ్డమీది కుమారస్వామిని ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

నర్సంపేట : హైదరాబాద్‌లో బుధవారం జరిగే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అంబేద్కర్) తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆర్‌పీఐ(ఏ) రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి డి.మోహనలాల్ పాటిల్ హాజరవుతున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను బరిలో దింపి పార్టీని విస్తృత స్థాయిలో నిర్మాణం చేయాలనే ఉద్దేశంలో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

ఇబ్బందులు పడొద్దు

చెన్నారావుపేట: యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడొద్దని, పంటలకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచుతామని స్థానిక సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు యాసంగిలో రైతులకు 1299 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశామన్నారు. 260 మెట్రిక్ టన్నుల యూరియా కోసం జిల్లా వ్యవసాయ అధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. మొక్కజొన్న 10,227 ఎకరాలు, వరి 7,092 ఎకరాల్లో పంటలను సాగు చేస్తున్నారని అన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టాలి

రాయపర్తి : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో బీజేపీ కార్నర్ ముగింపు సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కేంద ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోమయ్యగౌడ్, జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవి, అనిల్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్'ను విజయవంతం చేయాలి

నర్సంపేట రూరల్ : స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని పర్శనాయక్ తండాలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గ్రామ ముఖచిత్రం ఏర్పాటు చేసి ఇంటింటికీ తిరిగి పారిశుద్ధ్య పనులు చేయడమే కాకుండా వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ సునీల్‌కుమార్ రాజ్, డీఆర్‌డీఏ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, పాల్గొన్నారు.

జాతరలో రాజకీయ ప్రభలు నిషేధం

- ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి
- గీసుకొండ ఇన్‌స్పెక్టర్ నట్ల రాజు

గీసుకొండ: ఈ నెల 7న హోళీ పండుగ నుంచి ప్రారంభమయ్యే కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరలో రాజకీయ ప్రభలను నిషేధిస్తున్నట్లు స్థానిక ఇన్‌స్పెక్టర్ నట్ల రాజు తెలిపారు. జాతర ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల వారు సహకరించాలన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో తరహాలోనే రాజకీయ ప్రభలను పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిషేధిస్తున్నామన్నారు. ఎవరూ రాజకీయ ప్రభలను తేవద్దని విజ్ఞప్తి చేశారు. సాంప్రదాయంగా ఏనుగు, ఒంటె, గుర్రం తదితర ప్రతిమల ప్రభ బండ్లతో వచ్చే వారికి జాతరలో అనుమతి ఉంటుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జాతర ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. సమావేశంలో ఎస్‌ఐలు వెంకన్న ,శ్వేత, ఏఎస్‌ఐ సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

పౌర హక్కులను పరిరక్షించాలి

నెక్కొండ : పౌర హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని తహసీల్దార్ డీఎస్.వెంకన్న అన్నారు. మండలంలోని పనికర శివారు రామన్నకుంట తండా జీపీ పరిధిలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కల్పిస్తే పౌర హక్కు పరిరక్షణ చట్టం 1955 ననుసరించి అంటరానితనం ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు (అట్రాసిటీ) నిర్మూలనపై తండావాసులకు అవగాహన కల్పించారు. సమావేశంలో సర్పంచ్ రవినాయక్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంఈఓ రత్నమాల, ఏఓ నాగరాజు, ఏపీఓ జాకబ్,తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : సమస్యల పరిష్కారానికి అధికారులు నిరంతర కృషి చేస్తారని డిప్యూటీ తహసీల్దార్ సృజన్‌కుమార్ అన్నారు. మండలంలోని రంగాపురంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని దళిత కాలనీలతో పాటు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో ఆర్‌ఐ సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమా, సర్పంచ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకన్న

ఉపాధి హామీతో కూలీలకు ఊరట

- డీఆర్‌డీఓ సంపత్‌రావు

వర్ధన్నపేట: జాతీయ ఉపాధి హామీ పనులతో కూలీలకు ఎంతో ఊరట లభిస్తుందని కూలీలు ఈ పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ సంపత్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లిలో నర్సరీ, ప్రకృతి వనం, శ్మశాన వాటిక, డంపింగ్‌యార్డులను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. అనంతరం కూలీలకు శీతల పానీయాన్ని వారికి అందించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, సర్పంచ్ కొడగాని కవిత రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌ఖన్నా, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నారావుపేట : గ్రామంలోని ప్రజలు ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. మండలంలోని లింగాపురంలో మంగళవారం ఉపాధి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆజాదీకా అమృత్ సరోవర్‌లో భాగంగా గ్రామంలోని గోబిరియాకుంటను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఉపాధి కూలీలతో పిచ్చిమొక్కలు తొలగించి కట్టను వెడల్పు చేయిస్తామన్నారు. అలాగే పంటపొలాలకు నీరు నిల్వ ఉండే విధంగా కుంటను లోతుగా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈసీ కిషోర్, పంచాయతీ కార్యదర్శి నల్ల శ్వేత, టీఏ మనోహర్, ఎఫ్ఏ రమేష్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



కూలీలకు శీతలపానీయం అందిస్తున్న సంపత్‌రావు

గణేష్‌కుంట తండాలో బొడ్రాయి ప్రతిష్ఠాపన

రాయపర్తి: మండలంలోని గణేష్‌కుంట తండాలో బొడ్రాయి, ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ మూనావత్ సుజాతానాయక్, గాంధీ నాయక్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎండీ.నయీం, ఉస్మాన్, కంది ప్రభాకర్, కాశీనాథం, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మంత్రి